

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

# నియోజకవర్గ ప్రజలే నా బలం.. బలగం

**బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1: నియోజకవర్గ ప్రజలే తన బలం, బలగం అని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని శివునిపల్లిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గంలోని 82మంది లబ్ధిదారులకు రూ.38.93లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు నియోజకవర్గంలో తన నిధులతోపాటు పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, కుడా, మంత్రి సత్యవతిరాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బస్వరాజ్ సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నిధులు మొత్తం కలిపి 99 అభివృద్ధి పనులకు రూ.7.644కోట్ల విలువైన ప్రొసీడింగ్స్ అందించే కార్యక్రమానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయిలో ఉన్నానని, వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకు వచ్చానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే వచ్చే ఐదేళ్లలో కేసీఆర్ సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. సీఎం కేసీఆర్ తనను అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి సుమారు రూ.76కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కడియం శ్రీహరి లక్ష మెజార్టీతో గెలువాలన్నదే లక్ష్యమని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, గుడి వంశీధర్‌రెడ్డి, శ్రీలత, ఎంపీపీ సరితా బాలరాజు, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, రాజేశ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, మాజీ ఎంపీపీ జగన్‌మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, రైతు సమన్వయ సమితి సభ్యులు రాంబాబు, రాపోలు మధుసూదన్‌రెడ్డి, తోట వెంకన్న, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గన్ను నర్సింహులు, పార్టీ మండల అధ్యక్షులు జయపాల్‌రెడ్డి, వారాల రమేశ్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, స్టేషన్ ఘన్‌పూర్, ధర్మసాగర్, అధ్యక్షులు జీడి ప్రసాద్, హఫీజ్ పాల్గొన్నారు.

# వర్గీకరణ పేర గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్న రేవంత్‌రెడ్డి

- సీఎం కేసీఆర్ కృషితోనే రాష్ట్రంలో అభివృద్ధి
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మన్‌పహాడ్ నాయకులు

దేవరుప్పుల, అక్టోబర్ 1: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామంటూ ప్రకటించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్నారని పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని పెద్దతండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోత్ సుధాకర్ నాయక్ నేతృత్వంలో అనేక మంది కాంగ్రెస్ యూత్ నాయకులు హనుమకొండలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆదివారం మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి వర్గీకరణ ప్రకటనను గిరిజనులు తీవ్రంగా ఖండించడంతోపాటు గిరిజనులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసేలా సమాయత్తం కావాలన్నారు. కేసీఆర్ గిరిజన పక్షపాతిగా నిలిచారని, తండాల పురోగతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గుగులోత్ సురేందర్, ప్రవీణ్, అనిల్, నవీన్, సుజిత్, సుమన్, ప్రవీణ్ నాయక్ ఉన్నారు. వీరిని సర్పంచ్ గుగులోత్ కోక్యా నాయక్, ఎంపీటీసీ గుగులోత్ ఆశాజ్యోతి భగవాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు టాన్‌సింగ్ తీసుకురాగా, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, వర్కింగ్ అధ్యక్షుడు ధరావత్ రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, హేమూనాయక్, యూత్ నాయకులు గుగులోత్ పవన్, విజయ్, రాంసింగ్, మంగు ఉన్నారు. కాగా, మన్‌పహాడ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం తొర్రూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ వర్రె మధు, మండల యువజన నాయకులు ఏల సుందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి నేతృత్వంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వర్రె కుమార్, నిమ్మల మహేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి ఉన్నారు.

# రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధి

- సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు సకల సౌకర్యాలు
- మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- కంబాలపల్లిలో పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 1: రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలపల్లిలో రూ.కోటీ 50లక్షలతో మారెమ్మగుడి నుంచి మొట్లతండా వరకు బీటీ రోడ్డు, గడ్డిగూడెం తండాలో రూ.90లక్షలతో దుబ్బతండా నుంచి కంబాలపల్లి వరకు బీటీ రోడ్డు, బ్రాహ్మణపల్లిలో రూ.3కోట్లతో బ్రాహ్మణపల్లి నుంచి రెడ్యాల వరకు బీటీ రోడ్డు, సీత్లతండాలో రూ.65లక్షలతో వేంనూరు నుంచి లింగ్యాతండాకు బీటీరోడ్డు, ఇందిరానగర్ గ్రామ పంచాయతీల్లో రూ.కోటీ 27లక్షలతో ఇంద్రానగర్ నుంచి రంగాపురం వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు ఆడుతూ, పటాకులు కాల్చి సందడి చేశారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు గిరిజనులను ఓటు హక్కుగా మాత్రమే వాడుకున్నారని, వారి అభివృద్ధికి కృషి చేయలేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతూ మాయమాటలు చెబుతున్న వారిని కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ప్రతి కుటుంబానికి సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. ఎంపీపీ భూక్య మౌనిక, జడ్పీటీసీ లునావత్ ప్రియాంక, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్, నాయిని రంజిత్ కుమార్, సుదగాని మురళి, యాస వెంకటరెడ్డి, ఆవుల వెంకన్న, సర్పంచ్‌లు సందా వీరన్న, ఎండీ షఫీయుద్దీన్, మల్సూర్ నాయక్, వస్రాంనాయక్, సురేందర్ నాయక్, కిషన్ నాయక్, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం

- ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దు
- పజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత
- తెలంగాణ పథకాలు దేశంలో ఎక్కడా లేవు
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- నర్సింహులపేటలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం



మాట్లాడుతున్న ఎంపీ కవిత, చిత్రంలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, అక్టోబర్ 1: సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న సీఎం కేసీఆర్ మూడోసారి గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మానుకోట ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మరిపెడలో వంద పడకల దవాఖాన నిర్మాణ పనులను వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారని తెలిపారు. అర్ధరాత్రి ఆపద వచ్చినా మండల కేంద్రాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుతాయనని తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా ప్రభుత్వం రైతు బీమా అందజేస్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ పేదలకు గతంలో కంటే అనేక సంక్షేమ పథకాలను అందించారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వస్తున్న ప్రతిపక్ష నాయకుల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.

### మరోసారి పట్టం కట్టాలి: రెడ్యా

నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో అభివృద్ధి చేసిన తనను గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని గోపాతండా గ్రామపంచాయతీ పరిధిలో డీబీఎం 60 ప్రధాన కాలువపై వ్యవసాయ పనులకు వెళ్లేందుకు రూ.కోటితో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఏర్పాటుకు రూ.1.43కోట్లు, నరసింహస్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్ నిర్మాణానికి రూ.1 కోటీ 20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపేట వేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు. రూ.200కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వం రూ.200కోట్లు కేటాయించిందన్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నర్సింహులపేట, సిరోలు మండల కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేయడం జరుగుతుందని, దీంతో పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. గోపా తండాలో ఎస్సారెస్పీ డిబీఎం 60 ప్రధాన కాలువపై బ్రిడ్జి నిర్మాణం కోసం కోటి నర్సపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం కోటి 43లక్షలు నరసింహ స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డుకు రూ.1.20కోటి నిధులు, బోడుకా తండా నుంచి ధన్సింగ్ తండాకు తారు రోడ్డుకు రూ.50లక్షలు, బక్కతండా రూ.80లక్షలు, కొమ్మలవంచలో లెవెల్ బ్రిడ్జికి రూ.18లక్షలతోపాటు నరసరావుపేటలో సీసీ రోడ్డుకు రూ.20లక్షలు నర్సింహపురంబంజరలో రూ.20లక్షలు గ్రూప్ల తండాలో రూ.10లక్షలు సీసీ రోడ్ల ఏర్పాటుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ ఓ.అంబరీష్, పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటో దేవేందర్, శంకర్‌గౌడ్, రవి, దామోదర్‌రెడ్డి, రజితారెడ్డి, రమేశ్, మధు, అనిల్, కిషన్‌నాయక్, కాలు నాయక్, వంశీ ఉన్నారు.




అమృతమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నతమైన వ్యక్తిత్వం మీది. తేది. 23-9-2023 నాడు భౌతికంగా మీరు మా నుండి దూరమైనా మీ మధుర జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా మదిలో మెదులుతూనే ఉంటాయి.

పెద్దకర్మ : తేది. 02-10-2023 సోమవారం జరుగును.
కార్యస్థలం : మా స్వగృహము, జనగామ.
సహపంక్తి భోజనం : మ॥ 1.00 గం.లకు
విజయ ఫంక్షన్‌హాల్, హైదరాబాద్ రోడ్, జనగామ.

కీ॥శే॥ డా॥ అమృతం అయోధ్య గారు
మరణం: 23-9-2023

శోకతప్త హృదయాలతో..
భార్య:
కుమారుడు-కోడలు:
బావ మరిది : జి. సుదర్శన్ M.Sc., M.Ed
సెల్: 9000584767
వైష్ణవి ఫార్మా

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
సబ్ ఎడిటర్లు కావలెను
ప్రముఖ దినపత్రిక నమస్తే తెలంగాణ
వరంగల్ యూనిట్
కార్యాలయంలో పని చేయడానికి
సీనియర్ సబ్ ఎడిటర్లు/సబ్ ఎడిటర్లు
కావలెను.
తెలుగు భాష, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ మీద పట్టు,
ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్‌గా పని చేసిన అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను
hr@tppl.news మెయిల్ ఐడీకి
ఈ నెల 5 లోగా పంపగలరు.
వివరాలకు 040-23291159